## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ముట్టడి

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న పంచాయతీ సిబ్బంది

తాండూరు, మార్చి 11: పంచాయతీ ఉద్యోగులు, కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో తాండూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా పంచాయతీ ఉద్యోగులు, కార్మికులకు ఇవ్వాల్సిన ఆరు నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే ఉద్యోగ భద్రత కల్పించాలని, విధి నిర్వహణలో మృతి చెందితే రూ.5లక్షల బీమా చేయడంతో పాటు దహన ఖర్చులకు 20వేలు ఇవ్వాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి వినతిపత్రం అందజేశారు. మీ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## జైపూర్, కెలిఫర్ కాళ్ల అమరిక క్యాంపు ప్రారంభం

క్యాంపును ప్రారంభిస్తున్న ఆర్‌బీవోఎల్ సీఈవో శ్రీనివాస్‌రెడ్డి
కాళ్ల అమరికకు కొలతలు తీసుకుంటున్న సిబ్బంది

తాండూరు, మార్చి 11: మార్వాడీ యువమంచ్ తాండూరు శాఖ, ఆర్‌బీవోఎల్ ఆధ్వర్యంలో సోమవారం తాండూరు పట్టణం బాలాజీ మందిర్‌లో దివ్యాంగులకు ఉచిత జైపూర్, కెలిఫర్ కాళ్ల అమరిక క్యాంపును ఘనంగా ప్రారంభించారు. మొదటి రోజు వందమందికి కొలతలు తీసుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. బుధవారం వరకు క్యాంపు కొనసాగుతుందన్నారు. ఈ సందర్భంగా ఆర్‌బీవోఎల్ సీఈవో శ్రీనివాస్‌రెడ్డి, మార్వాడీ యువమంచ్ ప్రతి నిధులు మాట్లాడుతూ 200ల మందికి చికిత్సతో పాటు ఉచితంగా జైపూర్, కెలిఫర్ కాళ్ల అమరిక చేయనున్నట్లు తెలిపారు. సమాజ సేవలో భాగంగా తమ వంతు కృషిగా దివ్యాంగుల కోసం ఈ క్యాంపును చేపట్టినట్లు తెలిపారు. క్యాంపునకు వచ్చిన వారికి భోజన ఏర్పాట్లు కూడా చేసినట్లు తెలిపారు. తాండూరు నియోజక వర్గంలోని ప్రజలు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు పేర్కొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

బాధిత కుటుంబానికి రూ.50వేలు నగదు అందజేస్తున్న మాజీ సర్పంచ్ పెంటయ్య

పూడూరు, మార్చి 11 : మండల పరిధిలోని సోమన్‌గుర్తి గ్రామానికి చెందిన సాయి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. నిరుపేద కుటుంబానికి చెందిన సాయి మృతితో ఆయన భార్య, పిల్లలు ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న తిర్మలాపూర్ మాజీ సర్పంచ్ పెంటయ్య సోమవారం సాయి కుటుంబ సభ్యులను పరామర్శించి, గ్రామస్తుల సమక్షంలో రూ.50వేల నగదును అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పెంటయ్యను అభినందించారు.

### ఆలయ నిర్మాణం కోసం..

మండల పరిధిలోని సోమన్‌గుర్తిలో నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ మందిరం కోసం (రాకంచర్ల) తిర్మలాపూర్ మాజీ సర్పంచ్ పెంటయ్య రూ.50వేలు, అదే గ్రామానికి చెందిన గోపాల్ రూ.21వేలు ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో వెంకటేశ్, రాజు రెడ్డి, మల్లారెడ్డి, నారాయణ, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

దేవాలయంలో హోమం నిర్వహిస్తున్న దృశ్యం

పూడూరు, మార్చి11: పూడూరు మండలం హైదరాబాద్-బీజాపూర్ హైవే రోడ్డు పక్కనే ఉన్న శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో అమావాస్య అనంతరం తొలి సోమవారం రాములుచారి ఆధ్వర్యంలో ఆలయంలో హోమం, బ్రహ్మం గారి కాలజ్ఞానం, భజనలు నిర్వహిస్తారు. ఈ పూజలకు జిల్లా వాసులే కాకుండా హైదరాబాద్,మహబూబ్‌నగర్, సంగారెడ్డి ప్రాంతాల నుంచి భక్తులు వస్తారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## విద్యార్థులకు క్విజ్ పోటీలు

విజేతలకు బహుమతులను ప్రదానం చేస్తున్న జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల హెచ్ఎం అక్కమాదేవి, శిక్షణ ఫౌండేషన్ కోఆర్డినేటర్లు

పెద్దేముల్, మార్చి 11 : శిక్షణ ఫౌండేషన్ సంస్థ ప్రేరణ ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల స్థాయిలో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు మండల పరిధిలోని పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. క్విజ్ పోటీల్లో మండల కేంద్రంలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు విజయం సాధించి జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించారు. ఈ సందర్భంగా శిక్షణ ఫౌండేషన్ ఇన్‌చార్జి రాజు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు జనరల్ నాలెడ్జ్‌పై పట్టు సాధించాలన్నారు. ఆంగ్ల భాషలో కమ్యూనికేషన్ స్కిల్స్‌ను పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల, జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల హెచ్ఎం అక్కమాదేవి, శిక్షణ ఫౌండేషన్ కోఆర్డినేటర్లు తుల్జప్ప, ప్రభు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

యాలాల, మార్చి 11: స్థానిక బస్టాండ్ సమీపంలోని వ్యవసాయ పొలంలో సోమవారం ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైందని ఎస్సై శంకర్ తెలిపారు. స్థానికులు ఇచ్చిన సమా చారం మేరకు ఘటనా స్థలానికి చేరు కొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకు న్నామన్నారు. మృతుడి వయసు 45 నుంచి 50 ఉంటుందని, తెల్లని వెంట్రుకలు ఉన్నాయని తెలిపారు. మృత దేహం వద్ద టవల్‌తో పాటు స్లిప్పర్స్ లభించా యని తెలిపారు. మృతుడి వివరాలు తెలిస్తే 8712 670054 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

# పండుగలను ఐక్యంగా జరుపుకోవాలి

- మసీదులు, దర్గాల వద్ద పారిశుధ్య పనులు చేపట్టాలి
- అధికారుల సమావేశంలో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి

తాండూరు, మార్చి11:ముస్లింల పవిత్ర రంజాన్ నెల ప్రారంభం కావడంతో సోమవారం స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిధులతో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మసీదులు, దర్గాల వద్ద నిత్యం పారిశుధ్య పనులు చేపట్టాలని సూచించారు. ఉద్యోగులు నిర్లక్ష్యం చేయకుండా విధిగా బాధ్యతలు నిర్వ ర్తించాలని సూచించారు. పండుగలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. హిందూ ముస్లింలు ఐకమత్యంగా పండుగలు చేసుకోవాలని కోరారు. ఎవరికి ఎక్కడ ఇబ్బందులు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న, కౌన్సిలర్లు, పోలీస్ అధికారులు, మున్సిపల్ అధికారులతో పాటు వివిధ శాఖల సిబ్బంది ఉన్నారు

### మైనార్టీ వెల్ఫేర్ సేవలు అభినందనీయం

మైనార్టీ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సోమవారం నియోజకవర్గంలోని యువతీ, మహిళలకు కుట్టు మిషన్లు, సర్టిఫికేట్లను అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి, ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ మైనార్టీ వెల్ఫేర్ సేవలు అభినందనీ య మన్నారు. నిరుద్యోగ యువతీ, మహిళల కోసం కుట్టుమిషన్ శిబిరాలను నిర్వహిస్తు ఉచితంగా కుట్టు మిషన్లు అందించడం చాలా సంతోషమన్నారు. భవిష్యత్‌లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మైనార్టీ వెల్ఫేర్ ప్రతినిధులు, నాయకులు ఉన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవం

వికారాబాద్, మార్చి 11 : చైతన్య మహిళా సంఘం వికారాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం అలంపల్లి, 14వ వార్డులో మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చైతన్య మహిళా సంఘం రాష్ట్ర కో కన్వీనర్ శ్రీదేవి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మహిళలకు జీవనోపాధి అవకాశాలు తగ్గిపోతున్నాయని, మళ్లీ పని గంటలు పెంచి వెట్టిచాకిరీ చేయించుకుంటున్నారని అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం సహకరించాలన్నారు. కార్యక్రమంలో 14 వ వార్డ్ కౌన్సిలర్ రామస్వామి, సంఘం సభ్యులు విజయ, డి.దేవకుమారి, అమృత, ధర్మ సమాజ్ పార్టీ వికారాబాద్ మండల కన్వీనర్ మల్లికార్జున్ మహరాజ్, అశోక్ మహరాజ్, పూడూరు కో కన్వీనర్, చైతన్య మహిళా సంఘం జిల్లా కన్వీనర్ లక్ష్మి, స్వప్న, సీఐటీయూ వికారాబాద్ జిల్లా నాయకుడు శంకర్ పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు..

పరిగి టౌన్, మార్చి 11 : పరిగి పట్టణంలో సోమవారం రాత్రి ఎస్సై సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో డ్రంక్ అండ్‌డైవ్ తనిఖీలు నిర్వహించారు. మద్యం తాగి వాహనాలు నడుపుతున్న వ్యక్తులను గుర్తించి బ్రీత్ అనలైజ్ టెస్టులు నిర్వహించగా ఇద్దరు వ్యక్తులు మోతాదుకు మించి మద్యం తాగినట్లు గుర్తించారు. మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని డ్రంక్‌అండ్ డ్రైవ్ టెస్టులు మరింత పెంచి రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు కృషి చేస్తామన్నారు

వికారాబాద్, మార్చి 11: వికారాబాద్ సీసీఎస్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌లుగా బదిలీపై వచ్చిన అన్వర్‌పాషా, రఘురామ్ సోమవారం వికారాబాద్ జిల్లా ఎస్పీ కోటిరెడ్డిని ఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

## గ్రామాల్లో సమస్యలు పరిష్కరించాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ విజయలక్ష్మి

ధారూరు, మార్చి 11: గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అధికారులు ప్రత్యేకంగా చొరవ చూపి పరిష్కరించాలని ధారూరు ఎంపీపీ జైదుపల్లి విజయలక్ష్మీహన్మంత్ రెడ్డి అన్నారు. సోమవారం ధారూరు మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో వివిధ శాఖలకు సంబంధించి అభివృద్ధి తదితర అంశాలపై చర్చించారు. ధారూరు మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు, గురుకుల పాఠశాల ఏర్పాటు, ధారూరు మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను ఇంటర్ వరకు అప్‌గ్రేడ్ చేయాలని తీర్మానం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. మండల పరిధిలోని గ్రామాల్లో నెలకొన్న సమస్యలను త్వర గా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. వేసవిలో తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కేరెళ్లి నుంచి బుగ్గరామలింగేశ్వర ఆలయం వరకు ఉన్న రోడ్డులో జరుగుతున్న ప్రమాదాల నివారణకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఎంపీటీసీ అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. దీంతో సంబంధిత అధికారులు పరిశీలిస్తామని తెలిపారు. మున్నూరు సోమారం గ్రామంలో మంచి నీటి సమస్య ఉందని ఎంపీటీసీ రవి అధికారుల దృష్టికి తీసుకు రావడంతో వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ధారూరు జడ్పీటీసీ కోస్గం సుజాతావేణుగోపాల్ రెడ్డి, వైస్ ఎంపీపీ విజయ్‌కుమార్, ధారూరు ఎంపీడీవో నర్సింహులు, తహసీల్దార్ సజీదా బేగం, డిప్యూటీ తహసీల్దార్ విజయ్‌కుమార్, ఎంపీటీసీలు, వివిధ గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాప్రతినిధులకు సన్మానం

మర్పల్లి, మార్చి 11: ఇటీవల పదవీ కాలం ముగిసిన కొత్లాపూర్ మాజీ సర్పంచ్ ప్రభాకర్, ఉప సర్పంచ్ రాములును సోమవారం పల్లె దవాఖాన డాక్టర్ విజయ్ కుమార్ సన్మానించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ రాములు మాట్లాడుతూ పదవీ ఉన్నా లేకున్నా ప్రజల్లోనే ఉంటూ సేవ చేస్తామన్నారు. తమకు సహకరించిన గ్రామస్తులు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం వసంత, ఆశవర్కర్లు మంజుల, చిలకమ్మ పాల్గొన్నారు

# ధరణి సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

కందుకూరు, మార్చి 11: ధరణి సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సురుసాని సురేందర్‌రెడ్డితో కలిసి మాట్లాడుతూ.. ధరణి సమస్యల పరిష్కారం కోసం ఈనెల9వ తేదీ వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారని.. అందులో వచ్చిన ఒక్క సమస్యను కూడా పరిష్కరించలేదని పేర్కొన్నారు. స్పెషల్ డ్రైవ్ వల్ల రైతులకు ప్రయోజనం లేదని తెలిపారు. రైతులు తమ సమస్యల పరిష్కారం కాకపోవడంతో ఎండలో రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారని తెలిపారు. రైతులను ఎందుకు అయోమయానికి గురి చేస్తున్నారని ప్రశ్నించారు. కేవ లం పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని రైతులను మభ్యపెట్టడానికి నాటకాలు ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే ధరణి సమస్యలను పరిష్కరించాలి.. లేదంటే బీఆర్ఎస్ పార్టీ పక్షాన ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

కందుకూరులో మాట్లాడుతున్న జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్‌రెడ్డి

## ఆర్థిక సాయం

కందుకూరు, మార్చి 11: కందుకూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో 1994-1995లో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు.. తోటి స్నేహితుడు శ్రీశైలం మృతి చెందడంతో అతడి భార్యకు రూ.50వేల ఆర్థిక సాయం చేశారు. అలనాటి విద్యార్థులు వరలక్ష్మి, సునీత, సంతోష, అంజయ్య, జనార్దన్, సుదర్శన్, లక్ష్మారెడ్డి, వినోద్ కుమార్‌రెడ్డి, యాదగిరి, జంగయ్య, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## లో ఓల్టేజీ సమస్యను పరిష్కరించాలి

కులకచర్ల, మార్చి 11 : కులకచర్లలో లోఓల్టేజీ సమస్య తీవ్రంగా ఉందని విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని కులకచర్ల ఎంపీటీసీ ఆనంద్ తెలిపారు. కులకచర్ల గ్రామస్తులు లోవోఓల్టేజీ సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని సంబంధిత ఏఈ, డీఈలకు విషయం తెలియజేసినా పట్టించుకోవడం లేదని అన్నారు. లోఓల్టేజీ సమస్యల వలన కులకచర్ల గ్రామంలో ఫ్యాన్లు, టీవీలు పాడవుతున్నాయని అన్నారు. విద్యుత్ శాఖ అధికారులు స్పందించి లోఓల్టేజీ సమస్యను పరిష్కరించాలని తెలిపారు.

## గంజాయి పట్టివేత

బండ్లగూడ, మార్చి 11 : ఆటోలో తరలిస్తున్న గంజాయిని రాజేంద్రనగర్ ఎస్‌వోటీ పోలీసులు సోమవారం పట్టుకున్నారు. ఈ ఘటన అత్తాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మెట్రో పిల్లర్ నంబర్ 172 సమీపంలో ఉన్న సర్వీస్ రోడ్డులో ఆటోలో గంజాయిని తరలిస్తున్నట్లు వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్‌వోటీ పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. ఆటోలో తరలిస్తున్న 210 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు ఎంఎం పహాడ్‌కు చెందిన మహ్మద్ షకీల్‌గా గుర్తించారు. అత్తాపూర్ పోలీసులకు గంజాయితో పాటు నిందితుడిని అప్పగించారు. కేసు దర్యాప్తులో ఉన్నది.

## శిలాఫలకం తొలగించాలి



సూపరింటెండెంట్ రెహమాన్‌కు ఫిర్యాదు చేస్తున్న ప్రకాశ్‌రెడ్డి, మాధవాచారి

కందుకూరు, మార్చి 11: ప్రభుత్వ నిధులతో నిర్మించిన శ్మశాన వాటిక శిలాఫలకంపై ఏర్పాటు చేసిన పూర్వీకుల పేర్లను తొలగించాలని అధికారులకు ఫిర్యాదు చేశారు. మండల పరిధిలోని కొత్తగూడ గ్రామంలో ఈజీఎస్ నిధులు రూ.12.60లక్షలతో పాటు గ్రామ పంచాయతీ నిధులు రూ.3.82లక్షలు, మరో ప్రైవేట్ వ్యక్తి వద్ద తీసుకొచ్చిన రూ.3లక్షలతో ప్రభుత్వ శ్మశాన వాటికను నిర్మించారని.. శ్మశాన వాటిక శిలాఫలకంపై మాజీ సర్పంచ్ సాధ మల్లారెడ్డి తాత నాన మ్మలు వెంకటమ్మ, ఎల్లారెడ్డి పేర్లు రాశారని.. ప్రభుత్వ నిధులతో నిర్మించిన శ్మశాన వాటికపై ప్రైవేట్ వ్యక్తుల పేర్లు ఎలా పెడుతారని మాజీ డైరెక్టర్ సామ ప్రకాశ్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తల్లోజు మాధవాచారి సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో సూపరింటెండెంట్ రెహమాన్‌కు ఫిర్యాదు చేశారు. తక్షణమే శిలఫలకాన్ని తొలగించాలని డిమాండ్ చేశారు.

## పీసీబీ డైరెక్టర్ నియామకంపై హర్షం

కులకచర్ల, మార్చి 11 : సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, జడ్పీటీసీల గౌరవ వేతనం కోసం కృషి చేసిన తెలంగాణ పంచాయతీ రాజ్ చాంబర్ రాష్ట్ర అధ్యక్షుడు చింపుల సత్యనారాయణ రెడ్డిని పొల్యూషన్ కంట్రోల్ బోర్డు డైరెక్టర్‌గా సీఎం నియమించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీ రాజ్ చాంబర్ కార్యదర్శి మందిపల్ వెంకట్ హర్షం వ్యక్తం చేశారు.

## మంత్రులను అవమానించడం సరికాదు

వికారాబాద్, మార్చి 11 : యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో సీఎం రేవంత్‌రెడ్డి దంపతులు, మంత్రులు కోమటి రెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్‌కుమార్ రెడ్డిల సాక్షిగా దళితుడైన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కను బీసీ మహిళా మంత్రి కొండా సురేఖను నేలపై కూర్చో బెట్టి అవమానించడం సరికాదని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ దళిత నాయకుడు బి.కృష్ణయ్య ఒక ప్రకటనలో ఖండించారు. భవిష్యత్‌లో ఇలాంటివి పునరావృతం కాకుండా బహుజన సమాజం మేల్కొనాలన్నారు. డిప్యూటీ సీఎంకు సీఎం రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో ఆందోళన తప్పదని హెచ్చరించారు.

## లారీ, బైక్ ఢీ.. ఒకరి మృతి

కొడంగల్, మార్చి 11: లారీ, బైక్ ఢీ కొని వ్యక్తి మృతి చెందిన ఘటన పట్ట ణంలోని పోలీస్‌స్టేషన్ సమీపంలో సోమవారం జరిగింది. ఎస్సై భరత్‌రెడ్డి తెలిపిన వివరా లు.. మహబూబ్‌నగర్ రోడ్డు నుంచి కొడంగల్ వైపు ఓ లారీ వస్తున్నది. అదే సమయంలో బొంరాస్ పేట మండల పరిధిలోని నాజు ఖాన్ పల్లికి చెందిన రాజశేఖర్‌రెడ్డి (40) కొడంగల్ బస్తాండ్ బైక్‌పై వెళ్తుండగా లారీ ఢీకొట్టింది. దీంతో రాజశేఖర్‌రెడ్డి అక్కడి కక్కడే మృతి చెందాడు. లారీని స్వాధీనం చేసుకోవడంతో పాటు డ్రైవర్ ను అదుపులోకి తీసుకున్నారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నా మని తెలిపారు.

**బహిరంగ ప్రకటన**

సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ ఆర్.ఆర్.జిల్లా, చేవెళ్ళ మండలం, పామెన గ్రామం వద్ద గల సర్వే నం. 160/2/2 విస్తీర్ణం ఎ. 0-07 గుంటలు, 160/2/3 విస్తీర్ణం ఎ. 0-07 గుంటలు, సర్వే నం. 161/2/1A విస్తీర్ణం ఎ. 0-03 గుంటలు, 161/2/1AA విస్తీర్ణం ఎ. 0-02 గుంటలు, 161/2/2 విస్తీర్ణం ఎ. 0-03 గుంటలు, 161/2/3 విస్తీర్ణం ఎ. 0-02 గుంటలు, 161/3 విస్తీర్ణం ఎ.0-07 గుంటలు, 161/5 విస్తీర్ణం ఎ. 0-01 గుంటలు, 161/A విస్తీర్ణం ఎ.0-03 గుంటలు, 161/AA విస్తీర్ణం 0-02 గుంటలు, సర్వే నం. 162 విస్తీర్ణం ఎ.0-12 గుంటలు, 162/3/1 విస్తీర్ణం ఎ. 0-09 గుంటలు, 162/3/2 విస్తీర్ణం ఎ. 0-09 గుంటలు, 162AA2/2 విస్తీర్ణం ఎ.0-045 గుంటలు మరియు 162AA2/3 విస్తీర్ణం ఎ. 0-045 గుంటలు, మొత్తం విస్తీర్ణం ఎ. 1-36.5 గుంటల వ్యవసాయ భూములు, **సరిహద్దులు: ఉత్తరం:** పామెన గ్రామం రోడ్డు, **దక్షిణం:** బి. శంకరయ్య భూమి, **తూర్పు:** బి. నర్సిములు భూమి, **పశ్చిమం:** బి. రాజు భూమి గల దానిని దాని యజమాని మరియు స్వాధీనదారు శ్రీ గున్నాల గోపాల్ రెడ్డి తండ్రి జి.సంగారెడ్డి, R/o. చిల్కూర్ గ్రామం, మొయినాబాద్ మండలం, ఆర్.ఆర్.జిల్లా వారి నుండి కొనుగోలు చేయుటకు ఉద్దేశిస్తున్నారు మరియు నా క్లయింట్ భూమి యజమానికి టోకెన్ అడ్వాన్స్ చెల్లించారు మరియు అతని పేరున రిజిస్టర్డ్ సేల్ డీడ్ పొందుటకు ఉద్దేశిస్తున్నారు. మరియు ఎవరైనా పై సదరు ప్లాట్‌పై ఏదేని క్లెయిమ్, హక్కు, టైటిల్, ప్రయోజనం లేదా స్వాధీనతా కలిగి ఉన్నచో, ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి (7) రోజులలోగా దిగువ సంతకందారుకు సంబంధిత డాక్యుమెంటరీ రుజువుతో వారి అభ్యంతరాలను దాఖలు చేయవలెను, లేనిచో అమ్మకం లావాదేవిని పూర్తి చేస్తారు మరియు ఆతరువాత ఎలాంటి అభ్యంతరాలు పరిగణింపబడవు.

సం/- **డి. సంగప్ప,** B.Sc., LL.B, అడ్వకేట్
ప్లాట్ నం. 103, శ్రీ వెంకట సాయి నిలయం, ప్లాట్ నం. 149, స్నేహిత హిల్స్, ఫేజ్-I, పీరంచెరు, PBEL సిటీ దగ్గర, బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్, గండిపేట మండలం, ఆర్.ఆర్.జిల్లా-500086, TS. ఇ-మెయిల్:sangappa5979@gmail.com.
**సెల్: 9666135775**
తేది: 11-03-2024

**PUBLIC NOTICE**

Notice is hereby given to General Public that our client is intending to purchase All that the Piece and parcel of the agricultural land admeasuring AC 0.0150 Gts in survey no, 237/A2/2/1/1 in Sriramnagar(V) Moinabad (M) Ranga Reddy District having TD-cum -pass Book No. T05180250918 within the limits of local body Telangana state Bounded by North : land of M Dayakar Reddy, South : Other land of Balraj, East: Land of MD. Yousuf Rehman, West : Road and AC 0.0900 Gts in survey no, 237/E3/2/1/1 in Sriramnagar(V) Moinabad (M) Ranga Reddy District within the limits of local body Telangana state Bounded by North : land of M Dayakar Reddy, South : land of Balraj, East: Land of MD. Yousuf Rehman, West : Road from, (Schedule of Property) from, **SRI MOHAMMED IMRAN** Any person having or claiming any right, interest, claim, demand or benefit whatsoever in respect of the Schedule Property by way of sale, exchange, mortgage, gift, trust, development rights, inheritance, bequest, possession, lease, license, tenancy, lispendens, lien, charge, maintenance, easement or under any Agreement or Power of Attorney whatsoever or otherwise howsoever, is hereby required to notify the same in writing with documentary proof thereof to the undersigned at the address as mentioned below, within Seven (7) days from the date hereof, failing which it shall be construed that either there is no claim, demand, right or interests whatsoever in or over the Schedule Property adverse to the aforesaid owner or the same has been waived for all intents and purposes and sale shall be completed.

Sd/- **PRAVEEN KUMAR JAIN**
Advocate
H.No: 14-1-18, Near Police Station
Mangalhat, Hyderabad-500006.
**Cell: 9851609064**

**PUBLIC NOTICE**

The general public are hereby informing that my client VENKATA GANESH VARMA PERICHERLA S/o. Venkata Devan Raju Pericherla, Aged: 42 Years, occupation: Business, R/o Plot No: 502, Flat No: 102, Yashoravi Apartments, Matrusri Nagar, Zenas International School Road, Miyapur, Rangareddy District, Hyderabad, Telangana 500049. is intending to purchase all that part and parcel agricultural land bearing in Survey No. 160/A/2/2, admeasuring Ac. 2-20 guntas and Survey No. 160/A/2/1, admeasuring Ac. 2-00 are total admeasuring Ac. 4-20 guntas situated at Pendyal Village, Maheshwaram Mandal, Ranga Reddy District, Registration Sub-District Maheshwaram, Ranga Reddy District, bearing agricultural land Sy.No. 160/A/2/2 bounded by: NORTH: Sy.No. 169; SOUTH: Sy. No. 159; EAST: Sy. No. 149 and 150; WEST: Others Land and bearing agricultural land Sy. No. 160/A/2/1 bounded by: NORTH: Sy. No. 169; SOUTH: Sy. No. 159; EAST: Others: Land of Sy. No. 160 of K. Ganapathi Raju; WEST: Others: Land of Sy. No. 160 of M/S Best Landmark Realtor from its lawful owners and possessors (1) Sri. Kunadha Raju Ganapathi Raju, S/o. Sri. Venkata Rama Raju, aged about 46 years, Occupation: Business, R/o. House No. 1-137/D, Velicheru Village, Athreyapuram Mandal, East Godavari District, Andhra Pradesh State, Pin Code 533 235,(2) Sri./Smt./Kumari Kunadha Raju Prathima Madhavi, W/o. Ganapathi Raju, aged about 37 years, Occupation: Business, R/o. 1-138, Yenugupally Village, Delta Gannavaram Mandal Kothapet, East Godavari District, Andhra Pradesh, Pin Code 533240. My client paid token advance to the above said persons, if any person(s) having any claim, right, objections of whatsoever nature over the above said property/ies shall contact the undersigned along with relevant documents in support of their claim(s) within (7) days from the date of publication, failing which my client shall proceed with the sale transaction and thereafter no claims will be entertained.

**Sd/- J. JAGAN, Advocate**
Office: 7-302/1, M.B.R. Nagar,
Opp: Police Station, Ibrahimpatnam,
Rangareddy,
Cell: 8008688889, 9701036089